20వ రోజు

ఒక్క ఆదివారము మాత్రమే కాదు, దేవుని దృష్టిలో మీ ప్రతీ రోజూ ముఖ్యమే

కొలొస్సయులకు 3:17, 23–24

కంఠస్థ వాక్యం – కొలొస్సయులకు 3:23,24

ప్రభువువలన స్వాస్థ్యమును ప్రతిఫలముగా పొందుదుమని యెరుగుదురు గనుక, మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము కాక ప్రభువు నిమిత్తమని మన స్ఫూర్తిగా చేయుడి.

ఈ రోజు సత్యం: నా రోజువారీ పని కూడా దేవుని దృష్టిలో విలువైనది. నేను చేసే పని, చదువు, సేవ, కుటుంబ బాధ్యతలు ఇలా వేటిలోనైనా సరే, నేను దేవునికి మహిమకరముగా జీవించాలి.

1. మీరు రోజు చేసే పనిని నూతన దృష్టితో చూడండి

⇒ ప్రస్తుతం దేవుడు నా చేతుల్లో ఉంచిన బాధ్యత ఏమిటి?

ఉద్యోగమా? చదువా? ఇంటి బాధ్యతలా? వ్యాపారమా? కుటుంబమా? పరిచర్యా? ఉద్యోగం వెతకడమా?

⇒ నా రోజువారీ పనిలో ఏదైనా భాగాన్ని నేను చిన్నదిగా లేదా ప్రాముఖ్యత లేని దానిగా చూడడం మొదలుపెట్టానా?

⇒ దీనిని దేవుణ్ణి ఘనపరిచే ఒక అవకాశంగా నేను ఎలా చూడగలను?

2. దేవుని కోసము చేస్తున్నట్టుగా చేయాలి

⇒ మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము కాక ప్రభువు నిమిత్తమని మన స్ఫూర్తిగా చేయుడి.

– కొలొస్సయులకు 3:23,24.

⇒ ఈ రోజు నేను చేసే పనిని దేవుని కోసము చేస్తున్నానని భావిస్తే, నేను ఏ విషయాన్ని భిన్నంగా చేస్తాను? (మరింత నిజాయితీగా? శ్రద్ధగా? ఓపికగా? బాధ్యతగా? గౌరవంగా?)

⇒ నా వైఖరిలో ఏ మార్పు రావాలి?

సోమరితనమా? నిర్లక్ష్యమా? ఇతరులతో పోల్చుకోవడమా? కోపమా? ఎవరో చూస్తున్నప్పుడే బాగా పనిచేయడమా?

3. మీ పనికి విలువ దేవుడే ఇస్తారు అని నమ్మాలి

⇒ నా పనికి విలువను నేను దేనితో కొలుస్తున్నాను?

జీతమా? హోదా? పదోన్నతా(ప్రమోషనా)? గుర్తింపా? ఇతరుల ప్రశంసా? పోలికా?

⇒ నా పని ఎవరూ గమనించడం లేదనిపించినప్పుడు నేను గుర్తుంచుకోవలసిన సత్యం ఏమిటి?

గుర్తుంచుకోవాల్సిన మూడు మాటలు

1. మీరు రోజు చేసే పనిని నూతన దృష్టితో చూడండి

2. దేవుని కోసము చేస్తున్నట్టుగా చేయాలి

3. మీ పనికి విలువ దేవుడే ఇస్తారు అని నమ్మాలి